Power of Journalism

# పవర్ ఆఫ్ జర్నలిజం

PJ NEWS

/PJNEWS www.pjnewslive.com

Circulated at : Hyderabad, Guntur, Vijayawada, Prakasam, Anantapur, Nellore, YSR Kadapa, Visakhapatnam, East & West Godavari Districts.

అమరావతి | ఆంధ్రప్రదేశ్ | తెలంగాణ | గురువారం 06 జూలై 2023 | సంపుటి : 9 | సంచిక : 68 | పేజీలు : 4 | వెల : రూ. 2/-

# భీమవరం కేంద్రంగా పవన్ రాజకీయం



## భీమవరం నుంచి మళ్లీ పోటీకి సై అంటున్న పవన్..

## అక్కడ గెలవాలంటే జనసేనాని పెను సవాళ్లే.!

**పవర్ ఆఫ్ జర్నలిజం ప్రతినిధి, పశ్చిమ గోదావరి జిల్లా:**

సిఎం..సిఎం అని అరిస్తే నేను ముఖ్యమంత్రిని కాలేను.. మీరంతా నాకు ఓట్లు వేసి గెలిపించాలి.. ఇది జనసేన అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ నోట ఇటీవల సభల్లో తరుచుగా వినిపిస్తున్న మాట. అయితే సిఎం కావడం అటుంచితే అసలు పవన్ కళ్యాణ్ ఎమ్మెల్యేగా  కూడా గెలవలేరన్నది ఆయన్ని వ్యతిరేకిస్తున్న వైసీపీ నేతల నుంచి వస్తున్నమాట. అయితే ఈసారి తన గెలుపును ఎవరు ఆపలేరు.. జనసేన అసెంబ్లీ లో అడుగు పెట్టటం ఖాయం అని ఇటీవల తన వారాహి యాత్ర సందర్భంగా శపథం చేసిన పవన్ కళ్యాణ్.. తన మొత్తం 15 రోజుల పర్యటన లో నాలుగు రోజుల పాటు భీమవరంలోనే బస చేయడం ప్రాధాన్యత సంతరించుకుంది. తొలుత అనారోగ్యంగా ఉందని , 102 డిగ్రీల జ్వరంతో ఆయన బాధపడుతున్నారని జనసేన నేతలు - మిగతా3లో



# అన్ని వర్గాలకి అంబేద్కర్ ఆదర్శం

- అంబేద్కర్ స్మృతివనం: నిర్మాణ పనులను పరిశీలించిన మేరుగు, సజ్జల
- అంబేద్కర్ స్మృతివనం నిర్మాణం గొప్ప కార్యక్రమం
- ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి తీసుకున్న ఈ నిర్ణయం చరిత్రలో నిలిచిపోతుంది
- గత ప్రభుత్వం దళితులను ఎంతో మోసం చేసింది
- విజయవాడ నగరం నడిబొడ్డున అంబేద్కర్ విగ్రహం నిర్మాణం జరుగుతోంది.
- దేశంలోనే అతి పెద్ద 125 అడుగుల విగ్రహాన్ని నగరం నడిబొడ్డున ఏర్పాటు చేస్తున్నాం

**పవర్ ఆఫ్ జర్నలిజం ప్రతినిధి, విజయవాడ**

విజయవాడలో అంబేద్కర్ స్మృతివనం నిర్మాణ పనులు శరవేగంగా జరుగుతున్నాయి. ఇక, విజయవాడలో 125 అడుగుల అంబేద్కర్ విగ్రహాన్ని ఏపీ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్న విషయం తెలిసిందే.  ఈ క్రమంలో స్మృతివనం నిర్మాణ పనులను మంత్రి మేరుగు నాగార్జున, ఏపీ ప్రభుత్వ సలహాదారు సజ్జల రామకృష్ణారెడ్డి పరిశీలించారు. అంబేద్కర్ విగ్రహ ఏర్పాటు పనులు, స్మృతివనం నిర్మాణ పనులను పర్యవేక్షించారు. ఈ సందర్భంగా మంత్రి నాగార్జునకు, సజ్జలకు పనుల వివరాలను అధికారులు వివరించారు. అనంతరం, మంత్రి మేరుగు నాగార్జున మాట్లాడుతూ.. అంబేద్కర్ స్మృతివనం నిర్మాణం గొప్ప కార్యక్రమం. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి తీసుకున్న ఈ నిర్ణయం - మిగతా3లో

# విభజన హామీలు నెరవేర్చండి

- ప్రధాని నరేంద్ర మోడీ తో  సీఎం జగన్ భేటీ
- రాష్ట్రానికి సంబంధించిన పలు అంశాలపై చర్చ
- ప్రధానితో సమావేశానికి ముందు కేంద్రం హెూంమంత్రి అమిత్‌షాతో సమావేశమైన సీఎం
- రాష్ట్రానికి సంబంధించిన పలు అంశాలపై ప్రధానితో చర్చించిన ముఖ్యమంత్రి
- రాష్ట్ర విభజన సహా అపరిష్కృత అంశాలపై సత్వరమే దృష్టిపెట్టాలి
- ప్రధాని నరేంద్ర మోడీకి సీఎం జగన్ మోహన్ రెడ్డి  విజ్ఞప్తి



**పవర్ ఆఫ్ జర్నలిజం ప్రతినిధి, న్యూఢిల్లీ**

ప్రధాన మంత్రి నరేంద్రమోడీ తో ఏపీ సీఎం జగన్ భేటీ ముగిసింది. సుమారు గంటన్నర పాటు ప్రధానితో సమావేశమైన జగన్ రాష్ట్రానికి సంబంధించిన వివిధ అంశాలపై చర్చించినట్టు సమాచారం. అంతకుముందు జగన్ కేంద్ర హెూం మంత్రి అమిత్ షాతో 40 నిమిషాల పాటు సమావేశమయ్యారు. ఏపీ సీఎం జగన్‌మోహన్ రెడ్డి ఢిల్లీ పర్యటనలో బిజీబిజీగా గడిపారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ తో సీఎం జగన్ సమావేశం ముగిసింది. ప్రధానితో సమావేశం తర్వాత కేంద్రం ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్‌తో ముఖ్యమంత్రి సమావేశమయ్యారు. రాష్ట్రానికి సంబంధించిన వివిధ అంశాలపై చర్చించారు.  న్యూఢిల్లీ పర్యటనను ముగించుకుని సీఎం  తిరిగి తాడేపల్లికి సీఎం బయల్దేరారు.  పోలవరం ప్రాజెక్టు నిర్మాణవ్యయం రూ.55,548.87 కోట్లకు - మిగతా3లో



## సాక్ష్యాలను జేబులో పెట్టుకుని తిరుగుతున్నా

- ఎప్పుడైనా బయటకు తీస్తా: కుమారస్వామి
- కాంగ్రెస్ పార్టీపై మండిపడ్డ కుమారస్వామి
- కాంగ్రెస్ అవినీతిపై తన వద్ద సాక్ష్యాలు ఉన్నాయని వ్యాఖ్య
- జేబులో నుంచి పెన్ డ్రైవ్ తీసి చూపించిన స్వామి

2

## 83 ఏళ్లొచ్చాయ్.. ఇక రిటైర్ అవ్వండి

బీజేపీతో పొత్తు కోసం ఆయనే యత్నించారు..

రాజీనామా డ్రామాలు ఆడారు!

2

# ఒక్క రోజు ముందస్తుకు కూడా వెళ్లం



- ఎంపీ మిథున్ రెడ్డి స్పష్టీకరణ
- అమిత్ షాతో భేటీ సందర్భంగా ముందస్తుపై చర్చలు జరిగినట్లుగా ప్రచారం
- కొట్టి పారేసిన వైసీపీ ఎంపీ మిథున్ రెడ్డి
- రాష్ట్ర అభివృద్ధి, నిధుల కోసమే జగన్ కేంద్ర పెద్దలతో చర్చించారన్న మిథున్ - మిగతా3లో



## అజిత్ పవార్ అటు వైపు వెళ్లడం వెనుక శరద్ పవార్ ఆశీస్సులున్నాయి

- రాష్ట్రంలో జరుగుతున్న పరిణామాలు అసహ్యమేస్తున్నాయన్న రాజ్
- అజిత్, పటేల్ తదితరులు శరద్ ఆశీస్సులు లేకుండా ముందుకెళ్లరని వ్యాఖ్య
- ఇలాంటి రాజకీయాలు పవార్ తో ప్రారంభమై, ఆయనతోనే ముగిశాయన్న రాజ్

2

## రాష్ట్రానికి బ్రాండ్ అంబాసిడర్

# చంద్రబాబే!

- జగనోరా వైరస్‌తోనే ఎక్కువ డేంజర్,
- చంద్రబాబే వ్యాక్సిన్: నారా లోకేశ్
- కోవూరు నియోజకవర్గంలో ఉత్సాహంగా సాగిన పాదయాత్ర
- వైసీపీ పాలన ఎండగట్టిన నారా లోకేశ్
- జగన్ అప్పులతో ప్రజలపై భారం అంటూ మండిపాటు
- మాజీ మంత్రి అనీల్ అక్రమాస్తుల చిట్టా విడుదల



**పవర్ ఆఫ్ జర్నలిజం ప్రతినిధి, కోవూరు**

టీడీపీ యువనేత మాజీ మంత్రి నారా లోకేశ్ చేపట్టిన యువగళం పాదయాత్ర 147వ రోజు కోవూరు నియోజకవర్గంలో జనసందోహం నడుమ ఉత్సాహంగా సాగింది. లోకేశ్‌ను చూసేందుకు ప్రజలు భారీగా తరలివచ్చారు. ఆయనకు బ్రహ్మరథం పట్టారు. పలు వర్గాల ప్రజలు తమ గోడు వెళ్లబోసుకున్నారు. రాష్ట్రానికి చంద్రబాబే బ్రాండ్ అంబాసిడర్ అని, టిడిపి అధికారంలోకి వచ్చాక పెద్దఎత్తున పరిశ్రమలు తీసుకొచ్చి యువతకు 20 లక్షల ఉద్యోగాలు కల్పించి తీరుతారని - మిగతా3లో

# స్పైడర్ మ్యాన్ వేషధారణలో బాలుడు.. పార్కుకి వెళ్తే..

**న్యూయార్క్:** 15 ఏళ్ల అమెరికా టీనేజర్ స్పైడర్ మ్యాన్ వేషధారణలో పార్కుకు వెళ్తే అక్కడి ఆకతాయి యువత బాలుడిని ఎగతాళి చేసి గాయపరిచారు. పాపం స్పైడర్ మ్యాన్ కు ముక్కు నుండి రక్తం ధారకట్టడంతో నిస్సహాయంగా నిలుచుండిపోయాడు. వారు దాడి చేసిన వీడియో ఇప్పుడు వైరల్ గా మారింది. హడ్సన్ ఫాల్స్ కు చెందిన 15 ఏళ్ల అయిడిన్ పెడోన్ న్యూయార్క్ లోని ఒక పార్కు వారు నిర్వహించిన సూపర్ హీరో థీమ్ లో పాల్గొనేందుకు తనకు ఇష్టమైన స్పైడర్ మ్యాన్ గెటప్ వేసుకుని పార్కుకి వెళ్ళాడు. అంతలోనే అక్కడికి వచ్చిన కొంతమంది టీనేజర్లు అయిడిన్ చుట్టూ చేసిరి మొదట ఎగతాళి చేశారు. ఆ గుంపులోని ఒక అమ్మాయి అయిడిన్ ముఖంపై బలంగా కొట్టింది. దాంతో తూలిపడబోయిన అయిడిన్ ఆపుకుని స్పైడర్ మ్యాన్ మాస్క్ తొలగించగా ముక్కు మీద తీవ్ర గాయం కావడంతో రక్తం బొటబొటా కారింది. ఈ సంఘటన జరుగుతుండగా పార్కులో



మిగతావారు ఫోన్లో ఈ సన్నివేశాన్ని వీడియో తీస్తూ కనిపించడం విశేషం.

స్థానిక మీడియా న్యూయార్క్ పోస్ట్ తెలిపిన వివరాల ప్రకారం ప్రస్తుతం అయిడిన్ చికిత్స పొందుతున్నాడని, గో ఫండ్ మి అనే పేజీ ప్రతినిధులు మరోసారి అయిడిన్ ఇలా దెబ్బలు తినకుండా మార్షల్ ఆర్ట్స్ నేర్చుకోవడానికి చందాలు వసూలు చేయగా ఇప్పటికి 10,000 యూఎస్ డాలర్లు( రూ 8.21 లక్షలు) పోగయ్యాయని అన్నారు. ఆరో తరగతి చదువుతున్న అయిడిన్ కు ఆత్మన్యూనతా భావం ఎక్కువని, స్కూల్లో తరచుగా సహచరులు తనని ఆటపట్టిస్తూ ఉండటంతో ఆ భావం నుండి బయటపడేందుకు ఆదివారం తనకు ఇష్టమైన స్పైడర్ మ్యాన్ డ్రెస్ వేసుకున్నాడని, తీరా అక్కడ ఇలా జరగడం అమానుషమని అన్నారు. చుట్టూ ఉన్నవారు దాడిని ఆపకపోగా వీడియోలు తీస్తూ నవ్వుతుండడం మరింత బాధించిందని తెలిపారు. అయిడిన్ తల్లి ఫిర్యాదు మేరకు హడ్సన్ ఫాల్స్ పోలీసులు కేసు నమోదు చేసి దాడి చేసిన టీనేజ్ అమ్మాయిని అరెస్టు చేసి విచారిస్తున్నారు.

## ఈపీఎఫ్ఓ లో ఆఫీసర్ ఉద్యోగాలు.. ఖాళీలు ఎన్నంటే..!

**నోటిఫికేషన్ విడుదల చేసిన ఈపీఎఫ్ఓ**

**86 జూనియర్ ట్రాన్స్ లేషన్ ఆఫీసర్ పోస్టులు**

**రెండేళ్ల కాంట్రాక్ట్ ప్రాతిపదికన నియామకం**

జూనియర్ ట్రాన్స్ లేషన్ ఆఫీసర్ పోస్టుల భర్తీ కోసం ఎంప్లాయీస్ ప్రావిడెంట్ ఫండ్ ఆర్గనైజేషన్ (ఈపీఎఫ్ఓ) నోటిఫికేషన్ విడుదల చేసింది. వివిధ శాఖలలో మొత్తం 86 పోస్టులు ఖాళీగా ఉన్నట్లు పేర్కొంది. ఈ పోస్టుల భర్తీ కోసం అర్హతగల అభ్యర్థుల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తోంది. అధికారిక నోటిఫికేషన్ ప్రకారం.. గుర్తింపు పొందిన యూనివర్సిటీ నుంచి మాస్టర్స్ డిగ్రీ చేసిన అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవచ్చు. కాంట్రాక్ట్ ప్రాతిపదికన రెండేళ్ల కాలానికి ఈ నియామకాలు చేపడుతున్నట్లు సంస్థ వెల్లడించింది. ఎంపికైన అభ్యర్థులకు రూ.35,400 నుంచి రూ.1,12,400 వరకు జీతం చెల్లించనున్నట్లు పేర్కొంది. పోస్టులు, ఖాళీలు: జూనియర్ ట్రాన్స్‌లేషన్ ఆఫీసర్ (86)

రిజర్వేషన్: అన్ రిజర్వ్‌డ్ 23, ఈడబ్ల్యూఎస్ 12, ఓబీసీ 28, ఎస్సీ 14, ఎస్టీ 9, పీడబ్ల్యూబీడీ 4

వయోపరిమితి: అభ్యర్థుల గరిష్ఠ వయసు 30 సంవత్సరాలకు మించకూడదు

సడలింపులు: ఈడబ్ల్యూఎస్ అభ్యర్థులకు- 30 ఏళ్లు, షెడ్యూల్డ్ కులాలు, షెడ్యూల్డ్ తెగలకు 35 ఏళ్లు, ఇతర వెనుకబడిన తరగతులు 33 ఏళ్లు

జీతం: నెలకు రూ.35,400 నుంచి రూ.1,12,400

**అర్హతలు**

గుర్తింపు పొందిన యూనివర్సిటీ నుంచి హిందీలో మాస్టర్స్ డిగ్రీ, దీనిలో ఇంగ్లీషు తప్పనిసరి లేదా ఎలక్టివ్ సబ్జెక్ట్‌గానైనా చదివి ఉండాలి

లేదా గుర్తింపు పొందిన యూనివర్సిటీ నుంచి ఇంగ్లీష్‌లో మాస్టర్స్ డిగ్రీ, దీనిలో హిందీ తప్పనిసరి లేదా ఎలక్టివ్ గానైనా చదివి ఉండాలి.

గుర్తింపు పొందిన యూనివర్సిటీ లేదా ఇన్‌స్టిట్యూట్ నుంచి హిందీ టు ఇంగ్లీషుకు అనువాదం లేదా హిందీ నుంచి ఇంగ్లీషుకు అనువాదంలో డిప్లొమా లేదా సర్టిఫికెట్ కోర్సు చేసి ఉండాలి ఏదైనా కేంద్ర లేదా రాష్ట్ర ప్రభుత్వ అండర్‌టేకింగ్ సంస్థలో హిందీ నుంచి ఇంగ్లీషుకు అనువాదం లేదా హిందీ నుంచి ఇంగ్లీషుకు అనువాదంలో రెండేళ్ల అనుభవం తప్పనిసరి

# జీఎస్టీ అధికారుల కిడ్నాప్ ఉదంతంపై కేంద్రం సీరియస్

**హైదరాబాద్:** సరూర్ నగర్ పరిధిలో జీఎస్టీ అధికారుల కిడ్నాప్.. పోలీసులు ఆ కేసును చేధించిన ఘటనను కేంద్రం తీవ్రంగా పరిగణించింది. ఈ మేరకు కేంద్ర ఆర్థిక మంత్రిత్వ నిర్మలా సీతారామన్.. అధికారుల కిడ్నాప్ ఘటనపై తెలంగాణ పోలీసులను ఆరా తీశారు. అధికారుల కిడ్నాప్ ఉదంతాన్ని తీవ్రంగా ఖండించిన ఆమె.. నిందితులపై కఠిన చర్యలు తీసుకోవాలని తెలంగాణ డీజీపీ అంజనీ కుమార్, పోలీస్ కమిషనర్లను ఫోన్‌లో కోరారు. ఇదిలా ఉంటే.. హైదరాబాద్ సరూర్‌నగర్‌లో జీఎస్టీ అధికారులను కిడ్నాప్ చేసిన ఘటన తెలుగు రాష్ట్రాల్లో కలకలం రేపింది. జీఎస్టీ కట్టని షాప్‌ను సీజ్ చేయడానికి వెళ్లిన అధికారి ఆఫీసర్ మణిశర్మ, మరో అధికారి ఆనంద్‌లను.. దుకాణదారు, మరో ముగ్గురితో కలిసి కిడ్నాప్ చేశాడు. అయితే ఆగమేఘాలపై స్పందించిన పోలీసులు కిడ్నాపర్లను వెంటాడి అధికారులను రక్షించారు. కిడ్నాప్‌కు పాల్పడిన నిందితులు ఫిరోజ్, ముజీఫ్, ముషీర్, ఇంతియాజ్‌లను అరెస్ట్ చేశారు. వీరిని పోలీసులు మీడియా ముందు హాజరుపరిచారు. ఎల్బీనగర్ డీసీపీ సాయిశ్రీ మీడియాతో మాట్లాడుతూ.. శ్రీకృష్ణా నగర్‌లో ఫేక్ జీఎస్టీ నంబర్‌తో %స్క్రర్% కట్టని ఒక స్క్రాప్ గోదాంను సీజ్ చేసేందుకు..%+టూ% ఇంటెలిజెన్స్



ఇన్‌స్పెక్టర్ మణి శర్మ , ఆనంద్ లు వెళ్లారు. ఆ సమయంలో షాప్ నిర్వాహకుడు , మరో ముగ్గురు కలిసి... ఫార్చ్యూనర్ కార్ లో కిడ్నాప్ చేశారు. %+టూ% అధికారుల ఐడీ కార్డు లు చింపి..వారి పై దాడి చేశారు. మాకు సమాచారం అందగానే... దిల్‌సుఖ్ నగర్ రాజీవ్ చౌక్ వద్ద కిడ్నాపర్స్ ను అదుపులోకి తీసుకున్నాము. ఒక నిందితుడు ఖాయూం పరారీలో ఉన్నాడు. కేసు దర్యాప్తు చేస్తున్నాం అని డీసీపీ వెల్లడించారు.

# ఏసీ లేని వార్డులో డెలివరీ.. కయ్యానికి దిగిన వియ్యంకులు

**లక్నో:** యూపీలోని బారాబంకిలో నెలలు నిండిన తమ బిడ్డ డెలివరీకి ఏసీ వార్డులో చేర్పించలేదని కోపంతో ఓ గర్భవతి తల్లిదండ్రులు ఆమె అత్తమామలను చితక బాదారు. ఈ వీడియోని అక్కడున్నవారిలో ఒకరు సోషల్ మీడియాలో పోస్ట్ చేయడంతో వైరల్ గా మారింది. తమ బిడ్డకు నెలలు నిండడంతో డెలివరీ నిమిత్తం స్థానికంగా ఓ ప్రైవేటు హాస్పిటల్లో చేర్పించినట్టు తెలుసుకుని బిడ్డను చూసేందుకు ఆత్రుతతో హాస్పిటల్ కు వెళ్లారు గర్భవతి తల్లిదండ్రులు. తీరా అక్కడికి వెళ్లి చూస్తే ఏసీ వార్డులో కాకుండా నాన్ ఏసీ వార్డులో ఉన్న తమ బిడ్డను చూసి వారి ఆగ్రహం కట్టలు తెంచుకుంది. మొదట మాటల యుద్ధానికి తెరతీసిన వారు మెల్లగా ముష్టియుద్ధానికి తెగబడ్డారు. వియ్యంకుడు రామ్ కుమార్ తోపాటు అతని భార్యని ఇద్దరు పిల్లలను పట్టుకుని చితకొట్టేశారు. వారు కూడా తిరగబడటంతో గొడవ మరీ



పెద్దదైంది. రోడ్డు మీద నలుగురు చూస్తుండగానే ఈ వీరంగమంతా జరగడంతో ఎవరో వీడియో తీసి సోషల్ మీడియాలో పోస్ట్ చేశారు. ఇంకేముంది వీడియో ఎక్కడెక్కడో చక్కెర్లు కొడుతోంది.

# 83 ఏళ్లొచ్చాయ్..
# ఇక రిటైర్ అవ్వండి

రెబల్ ఎమ్మెల్యేలతో బుధవారం ర్యాలీ నిర్వహించిన మహారాష్ట్ర డిప్యూటీ సీఎం అజిత్ పవార్.. ఎన్సీపీ అధినేత, సొంత బాబాయ్ శరద్ పవార్‌పై తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. మీకు 83 ఏళ్ల వయసొచ్చింది.. రిటైర్ అయిపోయి.. కొత్తవాళ్లకు అవకాశం ఇవ్వాలంటూ వేదిక నుంచి ఎన్సీపీ సుప్రీంకు చురకలంటించా రాయన. అలాగే.. గతంలో బీజేపీతో జట్టు కట్టేందుకు శరద్ పవార్ ప్రయత్నించారని, పార్టీ చీఫ్ పదవికి రాజీనామా పేరుతో డ్రామాలు ఆడారంటూ సంచలన వ్యాఖ్యలే చేశారాయన. ఉద్దవ్ థాక్రే వైఖరిపై అసంతృప్తితో ఏక్‌నాథ్ షిండే బీజేపీతో జట్టు కట్టే సమయంలో.. పవార్ నేతృత్వంలోని ఎన్సీపీ ఎమ్మెల్యేలంతా బీజేపీ వైపే మొగ్గు చూపించారు. అంతేకాదు సంతకాల సేకరణ కూడా జరిగింది. మా వైఖరికి మద్దతు ప్రకటించాలని, లేకుంటే నియోజకవర్గాల్లో సమస్యలు వస్తాయని శరద్ పవార్ దృష్టికి తీసుకెళ్లాం. జయంత్ పాటిల్, నేను కలిసి ఈ మేరకు బీజేపీతో చర్చించేందుకు ముందుకు వచ్చాం కూడా. ఆ సమయంలో ఆయన(శరద్ పవార్‌ను ఉద్దేశించి) ఏం చేసినా మీడియా కంట పడకూడదని చెప్పారు. ఏదైనా ఉంటే బీజేపీ వాళ్లతో ఫోన్‌లో మాట్లాడమని సూచించారు. అప్పటికీ ఏక్‌నాథ్ షిండే ఇంకా ప్రభుత్వాన్ని కూడా ఏర్పాటు చేయలేదు.

**ఎందుకు మాట మార్చారో తెలీదు**

2019లో సమయంలోనే ప్రభుత్వ ఏర్పాటు కోసం ఎన్సీపీ ఐదుసార్లు బీజేపీతో భేటీ అయ్యిందని అజిత్ పవార్ అన్నారు. కానీ, ఏం జరిగిందో తెలియదు. హఠాత్తుగా బీజేపీతో పొత్తు లేదని.. శివసేనతో ముందుకు వెళ్తున్నామని నాకు చెప్పారు. కారణం ఏంటో కూడా నాకు తెలియదు. శరద్ పవార్ వెంట ఇప్పుడున్న వాళ్లు.. 2017లో శివసేనను కులపిచ్చి పార్టీ అన్నారు. కానీ, 2019లో వాళ్లతోనే కలిసి ప్రభుత్వం ఏర్పాటు చేశారు. అలాంటిది ఇప్పుడు నన్నెందుకు విలన్‌ను చేస్తున్నారో అర్థం కావడం లేదు. అయినా మీరంటే నాకు గౌరవం ఉంది



అంటూ శరద్ పవార్‌ను ఉద్దేశించి వ్యాఖ్యానించారు అజిత్ పవార్.

**ఆ డ్రామా ఎందుకు?**

ఒక ఐఏఎస్ అధికారి 60 ఏళ్లకు రిటైర్ అవుతాడు. ఇతర పార్టీల్లో నేతలకు రిటైర్‌మెంట్ వయసు ఉంటుంది. బీజేపీనే అందుకు ఉదాహరణగా తీసుకోండి. 75 ఏళ్లు రాగానే అద్వానీ, మురళి మనోహర్ జోషి లాంటి వాళ్లు పక్కకు తప్పుకున్నారు. అప్పుడే కదా కొత్త తరానికి అవకాశం దొరికేది. మరి ఎన్సీపీలో కొత్తవాళ్లకు అవకాశం ఉండదా?. మేం ఏమైనా తప్పు చేసి ఉంటే.. మాకు చెప్పండి సరిదిద్దుకుంటాం. మీ వయసు ఇప్పుడు 83 ఏళ్లు. ఇక రిటైర్ అవ్వారా? మాకు మీ ఆశీస్సులు ఇవ్వరా?.. మేం మీరు ఆయురారోగ్యాలో ఉండాలని ప్రార్థిస్తున్నాం అంటూ బాబాయ్ శరద్ పవార్‌ను ఉద్దేశించి వ్యాఖ్యానించారాయన. అంతేకాదు.. తాజాగా శరద్ పవార్ పార్టీ చీఫ్ పదవికి రాజీనామా చేయడం.. వెంటనే వెనక్కి తీసుకున్న వ్యవహారంపైనా అజిత్ పవార్ సెటైర్లు వేశారు. ఆ సమయంలో ఆయన సుప్రియా సూలేను జాతీయ అధ్యక్షురాలిగా ప్రకటించాలనుకున్నారు. అది మాకు అర్థమైంది. దానికి మేం సిద్ధంగా ఉన్నాం కూడా. వెనక్కి తీసుకునే ఉద్దేశమే ఉంటే రాజీనామా చేయడం ఎందుకని నిలదీశారాయన. ఇక తన సోదరి, ఎంపీ సుప్రియా సూలేకు ఎన్సీపీ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా బాధ్యతలు అప్పజెప్పడంపైనా అజిత్ పవార్ పరోక్షంగా స్పందించారు. పవర్‌ఫుల్ ఫ్యామిలీలో పుట్టకపోవడం మా తప్పా? అంటూ వ్యాఖ్యానించారాయన.

**ఏదో ఒక రోజు సీఎం అవ్వాలని..**

ఎన్సీపీ తిరుగుబాటు నేత, డిప్యూటీ సీఎం అజిత్ పవార్ తన మనసులో మాట బయటపెట్టారు. ఏదోఒకరోజు మహారాష్ట్రకు ముఖ్యమంత్రి అవ్వాలన్నదే తన కోరికని.. అది నెరవేర్చుకుని తీరతానని అన్నారాయన. 53 మంది ఎన్సీపీ ఎమ్మెల్యేలలో 40 మందితో పాటు ఎమ్మెల్సీల మద్దతు కూడా తనకు ఉందని అంటున్నారాయన. ఇదిలా ఉంటే.. ఎన్సీపీ సంక్షోభం కేంద్ర ఎన్నికల సంఘాన్ని చేరింది. శరద్ పవార్ తానే ఎన్సీపీని నడిపిస్తానని చెబుతుండగా.. అజిత?పవార్ నేతృత్వంలోని రెబల్ గ్రూప్ మాత్రం పార్టీ పేరు, గుర్తు కోసం ఎన్నికల సంఘాన్ని ఆశ్రయించింది. మరోవైపు శరద్ పవార్ వర్గం తిరుగుబాటు ఎమ్మెల్యేలపై అనర్హత వేటు వేయాలని మహారాష్ట్ర అసెంబ్లీ స్పీకర్ రాహుల్ నర్వేకర్‌కు లేఖ రాసింది.

## అమెరికా అధ్యక్ష భవనంలో కొకైన్.. బైడెన్ కొడుకుపైనే ఆరోపణలు!

అమెరికాలోని శ్వేత సౌధంలో అధికారులు కొకైన్ గుర్తించిన నేపధ్యంలో దీనివెనుక అధ్యక్షుడు జో బైడెన్ కుమారుడు హంటర్ బైడెన్ ప్రమేయమందంటూ పలు విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. హంటర్ బైడెన్ మాదక ద్రవ్యాలు తీసుకుంటూ గతంలో బహిరంగంగా దొరికిన ఉదంతాలు అనేకం



ఉన్నాయి. తండ్రి జో బైడెన్ హాలిడే వీకెండ్‌కు వెళ్లిన సమయంలో జోహంటర్ ఇక్కడకు వచ్చారని సమాచారం. ఈ విషయం బయటకు పొక్కడంతో సోషల్ మీడియాలో హంటర్ బైడెన్‌పై పలు మీమ్స్ ప్రత్యక్షమవుతున్నాయి. ఈ మాదకద్రవ్యాలను హంటర్ బైడెన్ అక్రమంగా వైట్‌హౌస్‌లోకి తీసుకువచ్చారని పలువురు ఆరోపిస్తున్నారు. కాగా గతంలో జో బైడెన్ కుమారుడు హంటర్ బైడెన్‌పై అమెరికా న్యాయ విభాగం.. ఫెడరల్ టాక్స్ ఎగవేత, మారణాయు ధాలు కలిగివున్నాడన్న ఆరోపణలు చేసింది. ఈ నేపధ్యంలో హంటర్ తాను అక్రమంగా ఆయుధాలు కలిగివున్నానన్న విషయాన్ని అంగీకరించారు. దీనికి తోడు హంటర్ బైడెన్ 2017, 2018లలో 1.5 మిలియన్ డాలర్ల అధిక ఆదాయంపై తన ఆదాయపు పన్నురిటర్న్‌లను దాఖలు చేయలేదు. అమెరికా అధ్యక్షుడు జోబైడెన్ కుమారుడు హంటర్ బైడెన్‌కు చెందిన ల్యాప్‌టాప్ నుంచి 9 వేల ఫొటోలను గతంలో మార్క్‌పోలో పబ్లిష్ చేసింది. వీటిలో హంటర్ డ్రగ్స్ తీసుకున్నవి, వేశ్యలతో ఉన్నవి, నగ్నంగా తిరుగుతూ ఎంజాయ్ చేస్తున్న ఫొటోలు ఉన్నాయి. డైలీమెయిల్ తెలిపిన వివరాల ప్రకారం ఈ ఫొటోలు బీచ్‌లలో హంటర్ ఎంజాయ్ చేస్తున్నట్లు స్పష్టం చేస్తున్నాయి. అలాగే హంటర్ స్మోకింగ్‌చేస్తూ, స్పీడ్ డ్రైవింగ్ చేస్తుంటారనే ఆరోపణలు కూడా ఉన్నాయి. ప్రతిష్టాత్మక వైట్ హౌస్‌లో కొకైన్ లభ్యమైన దరిమిలా ట్విట్టర్‌లో పలు కామెంట్లు వెల్లువెత్తుతున్నాయి. వైట్ హౌస్‌లో కొకైన్ కనిపించడం వెనుక ప్రధాన కారణం హంటర్ బైడెన్? అని, హంటర్ బైడెన్ దేశానికి చీడపురుగు, నేరగాడు అంటూ పలువురు దుమ్మెత్తి పోస్తున్నారు.

## లాయర్ల మధ్య వాగ్వాదం.. కోర్టు ప్రాంగణంలో కాల్పుల కలకలం

**న్యూఢిల్లీ:** ఢిల్లీలోని ఓ కోర్టులో బుధవారం ఉదయం కాల్పులు కలకలం చెలరేగింది. తీస్ హాజారీ కోర్టు ప్రాంగణంలో న్యాయవాదులు తుపాకీ చేతబట్టి కాల్పులకు తెగబడ్డారు. . అయితే ఈ ఘటనలో ఎవరికీ ఎలాంటి గాయాలు అవ్వలేదు. సమాచారం అందుకున్న



పోలీసులు కోర్టు వద్దకు చేరుకున్నారు. ఏదో విషయంపై రెండు వర్గాల లాయర్ల మధ్య వాగ్వాగం చోటుచేసుకుందని పోలీసులు తెలిపారు. ఈ గొడవ కాస్తా పెద్దది కావడంతో ఓ వర్గం న్యాయవాదులు తమ వద్ద ఉన్న పిస్తోళ్లతో గాల్లోకి కాల్పులు జరిపినట్లు పేర్కొన్నారు. ఈ ఘటనలో ఎవరికీ గాయాలు అవ్వలేదని పేర్కొన్నారు. కోర్టు వద్ద పరిస్థితి అదుపులో ఉన్నట్లు వెల్లడించారు. కోర్టులో కాల్పులు జరపడాన్ని బార్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా చైర్మన్ కేకే మనన్ ఖండించారు. దీనిపై పూర్తిస్థాయిలో విచారణ చేపడతామని తెలిపారు. అయితే సదరు గన్‌లకు లైసెన్స్ ఉందా లేదాన అనే కోణంలో దర్యాప్తు చేస్తామని చెప్పారు. ఒకవేళ లైసెన్స్‌డ్ ఆయుధాలు అయినప్పటికీ కోర్టు కాంప్లెక్స్‌లో న్యాయవాదులు కానీ ఇతరులు కానీ కాల్పులు జరపడం నేరమని పేర్కొన్నారు.

## అజిత్ పవార్ అటు వైపు వెళ్లడం వెనుక శరద్ పవార్ ఆశీస్సులున్నాయి

మహారాష్ట్రలో జరుగుతున్న రాజకీయ పరిణామాలకు స్వయంగా ఎన్సీపీ అధినేత శరద్ పవార్ ఆశీస్సులు ఉండవచ్చునని మహారాష్ట్ర నవనిర్మాణ సేన (ఎంఎన్ఎస్) అధ్యక్షుడు రాజ్ థాకరే మంగళవారం అన్నారు. శరద్ పవార్ నేతృత్వంలోని పార్టీని చీల్చి, రాష్ట్రంలోని శివసేన-



బీజేపీ ప్రభుత్వంలో ఆదివారం ఎన్సీపీ నేత అజిత్ పవార్ చేరడంపై రాజ్ థాకరే మీడియాతో మాట్లాడారు. రాష్ట్రంలో జరుగుతున్న పరిణామాలు అసహ్యమేస్తున్నాయన్నారు. ఇది రాష్ట్ర ప్రజలను అవమానించడమే తప్ప మరొకటి కాదన్నారు. అజిత్ పవార్ తో పాటు ప్రఫుల్ పటేల్, దిలీప్ వాల్సే, పాటిల్, చగన్ భుజ్‌భల్ వంటి నేతలు శరద్ పవార్ ఆశీస్సులు లేకుండా ముందుకు వెళ్లరన్నారు. రాష్ట్రంలో ఇలాంటి రాజకీయాలకు శ్రీకారం చుట్టిందే శరద్ పవార్ అని ఆరోపించారు. 1978లో నాటి వసంతదాదా పాటిల్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా 40 మంది కాంగ్రెస్ ఎమ్మెల్యేలను పవార్ చీల్చారని, పురోగామి లోక్‌సాహి దళ్ (పులోద్) ప్రభుత్వానికి తొలిసారి శరద్ పవార్ మద్దతు ప్రకటించారని గుర్తు చేశారు. అంతకుముందు ఇలాంటి ఘటనలు జరగలేదన్నారు. పవార్‌తో ప్రారంభమైన ఈ రాజకీయాలు... ఆయనతోనే ముగిశాయన్నారు.

## సాక్ష్యాలను జేబులో పెట్టుకుని తిరుగుతున్నా..



ఇటీవలి కాలంలో కాంగ్రెస్ పార్టీపై మాజీ ముఖ్యమంత్రి కుమారస్వామి తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పిస్తున్నారు. కాంగ్రెస్ పార్టీ అవినీతి భాగోతమంతా తన వద్ద ఉందని ఈరోజు ఆయన మరోసారి అన్నారు. కాంగ్రెస్ అవినీతికి చెందిన సాక్ష్యాలు తన జేబులోనే ఉన్నాయని చెపుతూ... జేబులో నుంచి ఒక పెన్ డ్రైవ్ ను బయటకు తీసి చూపించారు. సాక్ష్యాలను తాను జేబులోనే పెట్టుకుని తిరుగుతున్నానని చెప్పారు. ఎప్పుడైనా వాటిని విడుదల చేస్తానని అన్నారు. ఆఫీసర్ల పోస్టింగులకు బాధ్యత గల మంత్రి డబ్బులు ఎలా తీసుకుంటారని ప్రశ్నించారు. ప్రజల సమస్యల గురించి ప్రభుత్వం పట్టించుకోవడం లేదని... ఈ అంశాన్ని తాము అసెంబ్లీలో లేవనెత్తుతామని చెప్పారు.

# విభజన హామీలు నెరవేర్చండి

- మొదటి పేజీ తరువాయి

ఆమోదం తెలపాలని, సుదీర్ఘకాలంగా ఇది పెండింగ్‌లో ఉందని ప్రధాని దృష్టికి సీఎం తీసుకు వెళ్లారు. పోలవరం ప్రాజెక్టు పనులను వేగంగా తీసుకెళ్లేందుకు, తొలిదశ నిర్మాణానికి రూ.17,144 కోట్లు అవసరం అవుతుందని, ఇది కేంద్ర జలశక్తి శాఖ పరిశీలనలో ఉందని ప్రధాని దృష్టికి తీసుకు వచ్చారు. పోలవరం తొలిదశ నిర్మాణానికి, కేంద్ర ఆర్థికశాఖ ఇప్పటికే రూ.12911.15 కోట్ల మంజూరు గ్రీన్ సిగ్నల్ ఇచ్చిందని, అయితే తొలిదశలో భాగంగా మరో 36 గ్రామాల్లోని నిర్వాసితులకు సహాయ పునరావాసం ప్యాకేజీ ఇవ్వాల్సి ఉందని, ఇది ఇస్తేనే తొలిదశ పూర్తైనట్టని ప్రదానికి వివరించిన సీఎం. మొత్తంగా పోలవరం తొలిదశ నిర్మాణానికి రూ.17144 కోట్లు ఇవ్వాలని విజ్ఞప్తిచేసిన సీఎం. ఈమేరకు జలశక్తి శాఖకు ఆదేశాలు ఇవ్వాలని ముఖ్యమంత్రి కోరారు. అలాగే ప్రాజెక్టు నిర్మాణంలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం తన సొంద నిధులతో ఖర్చుచేసిన రూ.1310.15 కోట్లను వెంటనే రీయింబర్స్ చేయాలని సీఎం కోరారు. ప్రాజెక్టును సకాలంలో పూర్తిచేయడానికి పై రెండు అంశాలపై దృష్టిపెట్టాలని ప్రధానమంత్రికి సీఎం విజ్ఞప్తి చేశారు.

2014 జూన్ నుంచి 2017 జూన్ వరకూ తెలంగాణ రాష్ట్రానికి సరఫరాచేసిన విద్యుత్‌కు సంబంధించి బకాయిలు అలాగే పెండింగులో ఉన్నాయని, ఏపీకి రావాల్సిన రూ.7,230.14 కోట్ల రూపాయల చెల్లింపులకు సంబంధించి సుదీర్ఘకాలంగా పెండింగులో ఉందని, ఏపీ జెన్‌కో ఎదుర్కొంటున్న తీవ్ర ఆర్థిక ఇబ్బందులు దృష్ట్యా ఈ బకాయిలు



వచ్చేలా దృష్టిపెట్టాలని ప్రధానమంత్రిని కోరారు. జాతీయ ఆహార భద్రతా చట్టం అమల్లో హేతుబద్ధత లోపించిన విషయాన్ని మరోసారి ప్రధానమంత్రి దృష్టికి తీసుకెళ్లిన సీఎం. ఏపీకన్నా ఆర్థికంగా ముందువరుసలో ఉన్న మహారాష్ట్ర, కర్ణాటక, గుజరాత్ రాష్ట్రాలకు జాతీయ ఆహార భద్రతాచట్టం కింద కనీసంగా 10 శాతం అధికంగా కవరేజీ ఉందని, పథకం అమలుకు ఎంచుకున్న ప్రమాణాల్లో హేతుబద్ధత లేదని పీఎంకు వివరించిన సీఎం. నీతిఆయోగ్ కూడా దీన్ని నిర్ధారించిందని, రాష్ట్రంలో 56 లక్షల కుటుంబాలకు కేంద్రం రేషన్ దక్కకుండా పోతోందని, దీనివల్ల రాష్ట్ర ఖజానాపై ఏటా రూ.5,527 కోట్ల భారం పడుతోందని, సత్వరమే జోక్యంచేసుకోవాలని ప్రదానమంత్రిని కోరారు. ప్రతినెలా వినియోగించకుండా దాదాపు లక్ష టన్నుల బియ్యం కేంద్రం వద్ద ఉంటోందని, ఇందులో 77వేల టన్నులు రాష్ట్రానికి ఇస్తే సరిపోతుందని, ఈమేరకు తగిన చర్యలు తీసుకోవాలని ప్రధానిని ముఖ్యమంత్రి కోరారు. రాష్ట్ర విభజన సమయంలో ఇచ్చిన హామీలు పెండింగులో ఉన్నాయిని, ప్రత్యేక హెూదా సహా పార్లమెంటు సాక్షిగా ఇచ్చిన హామీలపై దృష్టిపెట్టాలని, రాష్ట్రంలో పారిశ్రామికాభివృద్ధికి, ఉద్యోగ, ఉపాధి అవకాశాలకు ప్రత్యేక హెూదా దోహదపడుతుందని, రాష్ట్రం స్వయం సమృద్ధి దిశగా ముందుకు సాగుతుందని, ఈమేరకు సానుకూల నిర్ణయం తీసుకోవాలని ప్రధానికి సీఎం విజ్ఞప్తి చేశారు. - రాష్ట్రంలో 13 జిల్లాలను 26 జిల్లాలుగా చేశామని, ప్రతి జిల్లాకు కనీసంగా 18 లక్షల జనాభా ఉందని ప్రధానికి సీఎం తెలిపారు. ప్రజలకు అత్యుత్తమ వైద్య సేవలు అందించేందుకు గతంలో ఉన్న 11 కాలేజీలకు తోడు అదనంగా మరో 17 కాలేజీల నిర్మాణాలను చేపట్టామని, ఈ కాలేజీలకు తగిన ఆర్థిక సహాయం చేయాలని సీఎం కోరారు. వైయస్సార్ కడప జిల్లాలో స్టీల్‌ప్లాంట్ నిర్మాణానికి రాష్ట్ర విభజన సందర్భంలో కేంద్ర హామీ ఇచ్చిందని, వెనకబడ్డ రాయలసీమ ప్రాంతంలో జీవనోపాధి మెరుగుపడ్డానికి, జీవన ప్రమాణాలు మెరుగుపడ్డానికి ఈ ప్రాజెక్టు చాలా అవసరమని పీఎంకు తెలిపిన సీఎం. స్టీల్‌ప్లాంట్‌కు అత్యంత అవసరమైన ముడి ఖనిజంకోసం మూడు గనులను ఏపీ ఎండీసీకి కేటాయించేలా కేంద్ర గనులశాఖకు ఆదేశాలు ఇవ్వాలని సీఎం విజ్ఞప్తి చేశారు. ఏపీ పౌరసరఫరాల శాఖకు దీర్ఘకాలంగా పెండింగులో ఉన్న సబ్సిడీ బకాయిలు రూ.1,702.90 కోట్లను మంజూరుచేయాఅని, 2012-13 నుంచి రూ. 2017-18 వరకూ ఇవి పెండిగులో ఉన్నాయని తెలిపిన సీఎం జగన్ మోహన్ రెడ్డి ప్రధానికి వివరించారు.

## ఈనెల 8న సీఎం జగన్ కళ్యాణదుర్గం పర్యటన



**అనంతపురం:** ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఈనెల 8వ తేదీన కళ్యాణదుర్గంలో పర్యటించనున్నారు. ఈ సందర్భంగా కళ్యాణదుర్గంలో ఏర్పాట్లను మంత్రులు పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, ఉషాశ్రీచరణ్, ముఖ్యమంత్రి ప్రోగ్రాం కోఆర్డినేటర్ తలశిల రఘురాం పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి పెద్దిరెడ్డి మాట్లాడుతూ.. ఈనెల 8వ తేదీన కళ్యాణదుర్గంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్ రైతు సభను విజయవంతం చేయండి. వైఎస్సార్ జయంతి సందర్భంగా ప్రభుత్వం ప్రతీ ఏటా రైతు దినోత్సవం నిర్వహిస్తోంది. కళ్యాణదుర్గం సభలో ఇన్ పుట్ సబ్సిడీని సీఎం జగన్ విడుదల చేస్తారు. సీఎం జగన్ రైతుల పక్షపాతి. రైతుల కోసం అనేక సంక్షేమ పథకాలు అమలు చేసిన ఘనత సీఎం జగన్‌దే. మూడు వేల కోట్ల రూపాయలతో ధరల స్థిరీకరణ నిధిని ఏర్పాటు చేశారు. రైతులకు గిట్టుబాటు ధరలు కల్పిస్తున్నారు అని తెలిపారు. ఇక, కార్యక్రమంలో ప్రభుత్వ విప్ కాపు రామచంద్రారెడ్డి, ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి, ఎమ్మెల్సీ మంగమ్మ, జెడ్పీ చైర్మన్ బోయ గిరిజమ్మ, ఏపీ ఉర్దూ అకాడమీ చైర్మన్ నదీం అహ్మద్, అహుడా ఛైర్మన్ మహాలక్ష్మి శ్రీనివాస్, కలెక్టర్ గౌతమి, ఎస్పీ శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## భీమవరం కేంద్రంగా పవన్ రాజకీయం..

- మొదటి పేజీ తరువాయి

ఈ సందర్భంగా బయటకు చెప్పారు. అయితే ఇదే సందర్భంలో వివిధ వర్గాల ప్రజలను కలుసుకోవటం పక్కన పెడితే " బ్రో " సినిమా టీజర్ కు అయన డబ్బింగ్ చెప్పటం అయనకు భీమవరంలో ప్రధాన ప్రత్యర్థి అయిన గ్రంధి శ్రీనివాస్ కు ఆయుధంగా మారింది. ఇది రాజకీయపరమైన విమర్శగా పక్కన పెట్టినా.. పవన్ కళ్యాణ్ అసలు ఎక్కడి నుంచి పోటీ చేస్తారనే విషయంపై పార్టీ నేతలకు క్లారిటీ వచ్చేసిందన్నది ఇపుడు భీమవరం కేంద్రంగా బయట జరుగుతున్న ప్రచారం. పవన్ మళ్లీ భీమవరం బరిలోనే నిలుస్తారంటూ బలమైన సంకేతాలు సైతం ఆ పార్టీ నుంచి వస్తున్నాయి. ముఖ్యంగా రెండో దఫా వారాహి విజయ యాత్ర షెడ్యూల్ రేపో, మాపో విడుదలవుతుంది. అది భీమవరం నుంచి మొదలైనా లేదా ఏలూరులో మొదలై ఉంగుటూరు , తాడేపల్లిగూడెం , తణుకు, ఆచంట మీదుగా భీమవరం చేరుకున్నాక రెండు రోజుల పాటు భీమవరంలోనే పవన్ కళ్యాణ్ బస చేయటం ఖాయంగా కనిపిస్తుంది. ఇదే సందర్భంలో కేవలం నేతలను మాత్రమే కాకుండా పవన్ కార్యకర్తలను సైతం కలుస్తారని ప్రచారం జరుగుతుంది.

### భీమవరం కేంద్రంగా పవన్ రాజకీయం..

మనం ఇంతకు ముందే చెప్పుకున్నట్లు జనసేన వర్గాల నుంచి ఇదే సంకేతాలు బలంగా వస్తున్నాయి . ముఖ్యంగా గోదావరి జిల్లాలను అంటి పెట్టుకుని ఉంటా అని పవన్ కళ్యాణ్ వ్యాఖ్యానించటం , భీమవరం సభలో ప్రసంగిస్తూ ఇది నేను పోటీ చేసే ప్రాంతం కాబట్టే డంపింగ్ యార్డ్ చూసాను.. మీరు చూసారా అంటూ అధికార వైసిపికి చెందిన తన ప్రత్యర్థి గ్రంధి శ్రీనివాస్ ను నిలదీయటం కూడా ఒక కారణం కనిపిస్తుంది. ముఖ్యంగా ఇక్కడ బలమైన సామాజిక వర్గాలుగా కాపులు , రాజుల తో పాటు శెట్టిబలిజ , గౌడ , తూర్పు కాపు వంటి వెనుకబడిన కులాల ప్రభావం ఎక్కువగా ఉంటుంది. దింతో సామజిక వర్గాల నేతలు తూర్పు కాపులతో పాటు గౌడ , శెట్టిబలిజ కుల నాయకులతో పవన్ వ్యూహాత్మకంగా సమావేశాలు నిర్వహించారు. వారి సమస్యలను ప్రస్తావించటం కూడా ఆయా వర్గాలను జనసేనకు చేరువ చేయటంలో భాగమనేది జరుగుతున్న ప్రచారం.

అయితే ఇవే సామాజికవర్గాల నేతలు పవన్ కళ్యాణ్ పర్యటన తరువాత అధికార వైసీపీకి అనుకూలంగా సమావేశాలు నిర్వహించటం, ప్రకటనలు చేయటం భీమవరం రాజకీయాలను వేడెక్కిస్తుంది . ఈ నేపథ్యంలో పవన్ ప్రసంగాలు వచ్చే ఎన్నికల్లో ఎంత వరకు ఓట్లు రాలుస్తాయనేది వేచి చూడాల్సిన ఉంటుంది. మరోవైపు పవన్ కళ్యాణ్ 2019 ఎన్నికల్లో దాదాపు 8 వేల ఓట్ల తేడాతో ఓడిపోయారు. ఇది జనసేన కార్యకర్తలు జీర్ణించుకోలేని విషయం. అయితే ఆ తరువాత పవన్ కళ్యాణ్ భీమవరంలో జనవాణి కార్యక్రమాన్ని మొదలు పెట్టటం , వారాహి సందర్భంగా బస ఇవన్నీ ఒకవైపు చేస్తుంటే పవన్ పట్ల సానుకూలత , ఓడిపోయారనే సానుభూతి పెరిగిందనేది జనసేన వైపు నుంచి వినిపిస్తున్న మాట . ఇక్కడ గత ఎన్నికల్లో ఒడి పోయిన సింపతి వర్క్ అవుట్ అవుతుందా , టి డి పి %--% జనసేన పొత్తు అనుకూలంగా మారుతుందా అంటే మరికొంత కాలం ఆగాల్సిందే ..! . ఇక్కడా పవన్ ఓటమి తరువాత ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లా అధ్యక్షుడు గోవిందరావు పార్టీని బలోపేతం చేయటానికి తన వంతు ప్రయత్నం చేస్తున్నారు . భీమవరం నియోజవర్గంలో టౌన్, గ్రామంలలో నాయకులను నియమించి బలమైన కార్యకర్తలను ఏర్పాటు చేసుకున్నారు. 2024 లో జనసేన విజయం సాధించేందుకు అన్ని ప్లాన్లు వేస్తున్నారు. ఇప్పటికే వీరవాసరం మండలంలో టిడిపి తో కలిసి ఎన్నికల్లో పోటీ చేసి మెరుగైన ఫలితం సాధించారు . గత పంచాయతీ, ఎంపీటీసీ , జడ్పిటిసి ఎన్నికల్లో టిడిపి తో జనసేన కలసి పోటీ చేసింది. వీరవాసరం మండలం జడ్పిటిసి జనసేన గెలుచుకుంటే మండల పరిషత్ చైర్మన్ పదవి టిడిపి గెలుచుకున్నాయి.

**టిడిపి, జనసేన పొత్తు ఉంటే..**

వై సి పి వ్యతిరేక ఓటు చీలనీయను అన్న పవన్ కళ్యాణ్ మాటతో టిడిపి , జనసేన మధ్య పొత్తు ఖాయం అనేది స్పష్టమవుతుందనేది సాధారణ రాజకీయ అవగాహన ఉన్న ప్రతి ఒక్కరు నిర్ధారణకు వచ్చిన పరిస్థితి . ఈక్రమంలో పశ్చిమగోదావరి జిల్లాలో నర్సాపురం , పాలకొల్లు , ఉండి , ఆచంట , భీమవరం , తణుకు , తాడేపల్లిగూడెం నియోజకవర్గాలు ఉన్నాయి . ఇక్కడ 2019 ఎన్నికల్లో టీడీపీ రెండు స్థానాల్లో విజయం సాధించింది . దీన్తో ఆరెండు చోట్ల తో పాటు మరో మూడు చోట్ల టి డి పి సర్వే చేయించుకుని మొత్తం 5 సీట్లు కావాలని రెండు జనసేనకు ఇవ్వాలనే యోచనలో ఉన్నట్లు ప్రచారం జరుగుతుంది .

# రాష్ట్రానికి బ్రాండ్ అంబాసిడర్ చంద్రబాబే!

- మొదటి పేజీ తరువాయి

యువనేత నారా లోకేష్ స్పష్టం చేశారు. ఎస్ పిఎస్ఆర్ నెల్లూరు జిల్లా కోవూరు నియోజకవర్గం సాలుచింతలలో మీడియా ప్రతినిధులతో ముచ్చటించారు. జగన్ ప్రభుత్వం చేతిలో మీడియా ప్రతినిధులు కూడా బాధితులేనని అన్నారు. టీడీపీ అధికారంలోకి వచ్చాక వారికి ఇళ్ల స్థలాలు ఇస్తామన్నారు.

**జగన్ చేసే అప్పుల భారమంతా ప్రజలపైనే!**

జగన్ చేసే అప్పులు ప్రజలపై భారం మోపుతోందని లోకేశ్ విచారం వ్యక్తం చేశారు. అగ్రరాజ్యాల్లోనూ సంక్షేమ పథకాలు ఉన్నాయి కానీ ఎకానమీని ముందుకు తీసుకెళ్లాలి హితవు పలికారు. చంద్రబాబు ఉన్నప్పుడు ఉన్న గ్రోత్ రేట్ ఇప్పుడు లేదని అన్నారు. వ్యవసాయం వెనకబడిందని చెప్పారు.

**కరోనా కంటే జగనోరా వైరస్ ప్రమాదకరం**

కరోనా కంటే ప్రమాదకరం జగనోరా వైరస్, అన్ని వ్యవస్థల్ని జగనోరా వైరస్ నాశనం చేసిందిన యువనేత నారా లోకేశ్ వ్యాఖ్యానించారు. వ్యాపారస్తులు కూడా జగనోరా వైరస్ బాధితులేనని పేర్కొన్నారు. కోవూరు అసెంబ్లీ నియోజకవర్గం సాలుచింతల క్యాంప్ సైట్‌లో వ్యాపారులతో నిర్వహించిన ముఖాముఖి సమావేశంలో యువనేత లోకేష్ మాట్లాడుతూ..."జగనోరా వైరస్ కి వ్యాక్సిన్ చంద్రబాబు నాయుడు. టీడీపీ అధికారంలో ఉన్నప్పుడు ఎటువంటి ఇబ్బంది లేకుండా వ్యాపారస్తులు వ్యాపారాలు చేసుకునే వారు. జగన్ పాలనలో క్రాప్ హాలిడే, ఆక్వా హాలిడే చూశాం. త్వరలో



వ్యాపారస్తులు బిజినెస్ హాలిడే ప్రకటించే ప్రమాదం ఉంది" అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు.

**అనిల్ అక్రమాస్తుల డాక్యుమెంట్ల విడుదలచేసిన లోకేష్**

కోవూరు నియోజకవర్గం సాలుచింతల క్యాంప్ సైట్‌లో యువనేత నారా లోకేష్ మీడియాతో చిట్‌చాట్ కార్యక్రమంలో నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి అనిల్ భూఅక్రమాలు, బినామీల పేరుతో చేసిన భూదందాలకు సంబంధించిన ఆధారాలు విడుదల చేశారు. "దొంతాలి వద్ద బినామీలు చిరంజీవి, అజంతా పేరు మీద 50 ఎకరాలు. విలువ రూ.10 కోట్లు. నాయుడుపేట లో 58 ఎకరాలు బినామీ పేర్లతో. విలువ రూ.100 కోట్లు. ఇనుమడుగు సెంటర్ లో బినామీలు రాకేష్, డాక్టర్ అశ్విన్ పేరుతో 400 అంకణాలు. విలువ రూ.10 కోట్లు. ఇస్కాన్ సిటీ లో బినామీల పేర్లతో 87 ఎకరాలు. విలువ రూ. 33 కోట్లు. అల్లీపురం లో 4వ డివిజన్ కార్పొరేటర్, డాక్టర్ అశ్విన్ (అనిల్ తమ్ముడు) పేరుతో 42 ఎకరాలు. విలువ రూ.105 కోట్లు. ఇందులో 7 ఎకరాలు ఇరిగేషన్ భూమి. సాదరపాళెం లో 4వ డివిజన్ కార్పొరేటర్, డాక్టర్ అశ్విన్ (అనిల్ తమ్ముడు) పేరుతో 12 ఎకరాలు. విలువ రూ.48 కోట్లు. ఒక పెద్ద కాంట్రాక్టర్ నుండి దశల వారీగా అనిల్ బినామీ చిరంజీవి కి కోట్ల రూపాయలు వచ్చాయి. బృందావనం లో శెట్టి సురేష్ అనే బినామీ పేరుతో 4 ఎకరాలు. విలువ 25 కోట్లు. దామరమడుగు లో బావమరిది పేరుతో 5 ఎకరాలు. విలువ 4 కోట్లు. గూడూరు- చెన్నూరు మధ్యలో 120 ఎకరాలు లేపేసాడు. 40 ఎకరాల్లో లే అవుట్ వేసారు" అని లోకేశ్ చెప్పారు. అంతకుమునుపు, అనేక మంది యువనేతను కలిసి తమ సహచరులతో సహా టీడీపీలో చేరారు.

## అన్ని వర్గాలకి అంబేద్కర్ ఆదర్శం

- మొదటి పేజీ తరువాయి



చరిత్రలో నిలిచిపోతుంది. గత ప్రభుత్వం దళితులను ఎంతో మోసం చేసింది. అంబేద్కర్ విగ్రహం నిర్మించేందుకు సరైన స్థలం కూడా చంద్రబాబు ఇవ్వలేదు. ప్రస్తుతం పనులు వేగంగా జరుగుతున్నాయి. త్వరలోనే అంబేద్కర్ స్మృతివనం పనులు పూర్తి చేసి ప్రారంభిస్తామని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా సజ్జల రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ.. విజయవాడ నగరం నడిబొడ్డున అంబేద్కర్ విగ్రహం నిర్మాణం జరుగుతోంది. భారతదేశం గర్వించదగ్గ అంబేద్కర్ స్మారకార్థం స్మృతివనం పనులు 20 ఎకరాలలో శరవేగంగా జరుగుతున్నాయి. దేశంలోనే అతి పెద్ద 125 అడుగుల విగ్రహాన్ని నగరం నడిబొడ్డున ఏర్పాటు చేస్తున్నాం. ఈరోజు అంబేద్కర్ స్మృతివనం పనులు పరిశీలించాం. భారతదేశం గర్వించదగిన నేత అంబేద్కర్. ప్రపంచంలోనే భారత రాజ్యాంగం చాలా పటిష్టమైనది. అన్ని వర్గాలకి అంబేద్కర్ ఆదర్శం. అంబేద్కర్ పేరు చరిత్రలో నిలిచిపోయేలా ప్రతిపాదించడమే కాదు.. పనులు ప్రారంభించిన ఘనత సీఎం జగన్‌ది. అంబేద్కర్ జ్ఞాపకాలను ఎన్నేళ్లయినా గర్వంగా చెప్పుకుంటాం. రాజకీయపరంగా ఎన్ని ఒత్తిళ్లు ఎదురైనా గొప్ప రాజ్యాంగాన్ని అంబేద్కర్ రూపొందించారు. టీడీపీ హయాంలో అంబేద్కర్ విగ్రహ నిర్మాణానికి మూలపడిన ప్రాంతంలో స్థలం పేరుకే కేటాయించారు. అంబేద్కర్ విగ్రహం ఏర్పాటు చేస్తామని ప్రకటించి ఎటువంటి పనులు చేయలేదని అన్నారు.

## ఒక్కరోజు ముందస్తుకు కూడా వెళ్లం:



తమకు ముందస్తు ఆలోచన లేదని వైసీపీ ఎంపీ మిథున్ రెడ్డి బుధవారం స్పష్టం చేశారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఢిల్లీ పర్యటన నేపథ్యంలో మీడియా ప్రతినిధులు ముందస్తు గురించి ప్రశ్నించారు. ఈ సందర్భంగా మిథున్ రెడ్డి మాట్లాడుతూ... ఒక్కరోజు కూడా తాము ముందస్తుకు వెళ్లేది లేదన్నారు. రాష్ట్ర అభివృద్ధి, నిధులకోసమే సీఎం జగన్ కేంద్ర పెద్దలతో చర్చించారన్నారు. జగన్ తన ఢిల్లీ పర్యటనలో ప్రధాని మోదీ, కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్, కేంద్ర హెూంశాఖ మంత్రి అమిత్ షా తదితరులతో భేటీ అయ్యారు. అమిత్ షాతో భేటీ సందర్భంగా ముందస్తు చర్చకు వచ్చినట్లుగా మీడియాలో కథనాలు వచ్చాయి. కేంద్రం ముందస్తుపై ఆలోచన చేస్తోందని, ఈ క్రమంలో తమకు దగ్గరగా ఉన్న పార్టీలతో ఈ అంశాలపై చర్చలు జరుపుతోందని ప్రచారం సాగుతోంది. ఇందులో భాగంగా జగన్ తోను ఏపీలో ముందస్తుపై చర్చలు జరిపి ఉంటుందనే ప్రచారం సాగింది. అయితే ఈ ప్రచారాన్ని ఎంపీ మిథున్ రెడ్డి కొట్టిపారేశారు.

## ప్రత్యక్ష రాజకీయాల్లోకి గంటా శ్రీనివాస్ కుమారుడు? లోకేశ్ పాదయాత్రలో రవితేజ!

**వచ్చే ఎన్నికలే గంటాకు చివరివి కావొచ్చంటున్న అనుచరులు**

**కొడుకును ముందుకు తీసుకొచ్చే అవకాశం**

**వారం రోజులుగా పాదయాత్రలో లోకేశ్ తో కలిసి నడుస్తున్న రవితేజ**



రాజకీయాల్లో గంటా శ్రీనివాసరావుది ఒక ప్రత్యేకమైన స్థానమని చెప్పుకోవాలి. వరుసగా ఒకసారి ఎంపీగా, నాలుగుసార్లు ఎమ్మెల్యేగా గెలుపొందిన ఆయన పేరిట ఒక రికార్డు ఉంది. నాలుగు సార్లు పోటీ చేసిన చోట నుంచి తిరిగి పోటీ చేయకుండా నాలుగు నియోజకవర్గాల నుంచి ఆయన ఎమ్మెల్యేగా గెలుపొందారు. ప్రస్తుతం విశాఖ నార్త్ ఎమ్మెల్యేగా ఉన్న ఆయన... వచ్చే ఎన్నికల్లో భీమిలి నుంచి పోటీ చేసే అవకాశాలు ఉన్నాయని చెపుతున్నారు. మరోవైపు వచ్చే ఎన్నికలే గంటాకు చివరివి కావచ్చని, ఆ తర్వాత ఆయన ప్రత్యక్ష రాజకీయాలకు దూరమయ్యే అవకాశం ఉండొచ్చని ఆయన అనుచరులు చెపుతున్నారు. తన వారసుడు రవితేజను ముందుకు తీసుకురావచ్చని అంటున్నారు. రవితేజ మాజీ మంత్రి నారాయణ కూతురుని పెళ్లి చేసుకున్న సంగతి తెలిసిందే. ఇప్పటి వరకు రాజకీయాల్లో ఎప్పుడూ ప్రత్యక్షంగా కనిపించని రవితేజ... నారా లోకేశ్ పాదయాత్రలో కనిపిస్తున్నారు. గత వారం రోజులుగా యువగళం పాదయాత్రలో లోకేశ్ తో కలిసి నడుస్తున్నారు. లోకేశ్ పాదయాత్రలో రవితేజ కనిపిస్తుండటం ఆసక్తికరంగా మారింది.

## మార్గదర్శిపై సీఐడీ విచారణకు రామోజీరావు, శైలజా కిరణ్ డుమ్మా



**అమరావతి:** మార్గదర్శి చిట్‌ఫండ్స్ ఆర్థిక అక్రమాల కేసులో ఏ%--%1 చెరుకూరి రామోజీరావు, ఏ-2 శైలజ కిరణ్ తాము గుంటూరులో సీఐడీ విచారణకు హాజరుకాలేమని తెలిపినట్లు సమాచారం. అనారోగ్య కారణాలతో రామోజీరావు, రాలేని పరిస్థితుల్లో ఉన్నందున శైలజ కిరణ్ విచారణకు హాజరుకాలేమని ఈ-మెయిల్ ద్వారా సీఐడీ అధికారులకు సమాచారం ఇచ్చారు. చందాదారుల సొమ్మును చిట్‌ఫండ్స్ చట్టానికి విరుద్ధంగా సొంత ప్రయోజనాలకు మళ్లించడం, రిజర్వ్ బ్యాంకు నిబంధనలకు విరుద్ధంగా అక్రమ డిపాజిట్ల సేకరణ కేసులో రామోజీరావు, శైలజ కిరణ్‌తోపాటు మరికొందరిపై సీఐడీ కేసు నమోదు చేసిన విషయం తెలిసిందే. ఏపీలో ఉన్న చందాదారుల నిధులను అక్రమంగా మళ్లించారు.. కాబట్టి నిందితులిద్దర్నీ ఏపీలో విచారించడం సరైందని సీఐడీ అధికారులు భావించారు. మరోవైపు.. హైదరాబాద్‌లో విచారణ సందర్భంగా సీఐడీ అధికారులను తమ నివాసంలోకి అనుమతించకుండా రామోజీరావు తన సిబ్బంది ద్వారా చాలాసేపు అడ్డుకోవడం గమనార్హం. దీంతో ఈ నెల 5న గుంటూరులో సీఐడీ ప్రాంతీయ కార్యాలయంలో విచారణకు హాజరుకావాలని రామోజీరావు, శైలజ కిరణ్‌లకు సీఐడీ అధికారులు సీఆర్‌పీసీ 41(ఏ) కింద గత నెల 22న నోటీసులు జారీచేశారు.

# విద్య రంగంలో విప్లవాత్మక మార్పులు...

- **సర్కారీ విద్య బలోపేతానికి పలు సంస్కరణలు**
- **అత్యున్నత స్థాయికి చేరిన విద్యా ప్రమాణాలు**
- **ఏపీ శాసనసభాపతి తమ్మినేని సీతారాం**

ఆముదాలవలస, పవర్ ఆఫ్ జర్నలిజం న్యూస్ జూలై 05: ప్రభుత్వ విద్యారంగం బలోపేతం చేసేందుకు, విద్య రంగానికి చెందిన పలువురు మేధావులు సలహాలు సూచనలు అందిస్తున్నారని ఏపీ శాసనసభాపతి తమ్మినేని సీతారాం పేర్కొన్నారు.తమ పిల్లలకు అవసరమయ్యే మెరుగైన బోధన,సులభతర అభ్యసన కోసం పాఠశాల విద్యార్థుల తల్లిదండ్రులు కూడా భాగస్వాములు కావాల్సిన అవసరం ఉందని సభాపతి కోరారు.బుధవారం మండలం తొగరాం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పేరెంట్స్ టీచర్స్ అసోసియేషన్ సమావేశంలో స్పీకర్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఒకప్పుడు సర్కారీ పాఠశాలలో ఒకరిద్దరు ఉపాధ్యాయులతో ఒకటి నుండి ఐదవ తరగతి వరకు బోధన సాగేవన్నారు. ఆ ఉపాధ్యాయులే ప్రతి సబ్జెక్టును బోధన చేసేవారన్నారు. ఆ పరిస్థితి పోయి ప్రతి పాఠశాలలో, ప్రతి సబ్జెక్టును బోధించేందుకు ఉపాధ్యాయులను నియమించేలా రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి చర్యలు చేపట్టారన్నారు. ప్రాథమిక పాఠశాల స్థాయి నుండి విద్యార్థులలో చదువు పట్ల శాస్త్రీయ దృక్పథం, పోటీ తత్వం అలవడేలా పాఠ్యాంశాల రూపకల్పనకు విద్యారంగంలో నిపుణుల సహాయంతో చర్యలు చేపట్టడం జరిగిందన్నారు. తద్వారా రాష్ట్రంలో విద్యా ప్రమాణాలు అత్యున్నత స్థాయికి చేరుకున్నాయని సభాపతి పేర్కొన్నారు. విద్యారంగంలో అత్యున్నత ప్రమాణాలను సాధించేందుకు, జగనన్న అమ్మ ఒడి, విద్యాదీవెన, వసతి దీవెన, జగనన్న గోరుముద్ద, రాగి జావ పంపిణీ, ఆంగ్ల మాధ్యం, సిబిఎస్ఈ సిలబస్, ట్యాబ్‌ల పంపిణీ, స్మార్ట్ టివిల ఏర్పాటు, బైజూస్ కంటెంట్ వంటివి



చేపట్టారన్నారు.కెజిబివిలను ఇంటర్ వరకు స్థాయి పెంపు,కొత్త కళాశాలల ఏర్పాటు,నాడు నేడు తదితర కార్యక్రమాలను అమలు చేయడం గొప్ప విషయం అన్నారు. ఇటువంటి గొప్ప సంస్కరణలు చేపట్టిన ఘనత, దేశంలో ఒక జగన్ మోహనరెడ్డికే చెల్లిందన్నారు.విద్యపై పెట్టే పెట్టుబడి మన ఉజ్వల భవిష్యత్తు కోసం పెట్టే పెట్టుబడిగా ముఖ్యమంత్రి భావిస్తుంటారని పేర్కొన్నారు.విద్యారంగంలో ముఖ్యమంత్రి తీసుకువచ్చిన విప్లవాత్మక సంస్కరణల ఫలితంగా, మన రాష్ట్రం ప్రగతి పథంలో దూసుకుపోతోందని అన్నారు.రాష్ట్ర విద్యార్థులు వివిధ పోటీ పరీక్షల్లో ఘన విజయాలను సాధించడమే కాకుండా,ప్రపంచ స్థాయిలో పోటీ పడేవిధంగా మన విద్యా ప్రమాణాలను ముఖ్యమంత్రి ఉన్నత శిఖరాలకు చేర్చారని కొనియాడారు.ఈ విషయాలన్నీ విద్యార్థుల తల్లిదండ్రులు గమనించాలని కోరారు. పాఠశాల అభివృద్ధికి మెరుగైన సలహాలు సూచనలు ఇవ్వాలని కోరారు. పాఠశాల అభివృద్ధికి ఇచ్చే ప్రతి సూచనను స్వీకరించి, అమలు చేస్తామన్నారు. భవిష్యత్తులో ప్రభుత్వ విద్య సంస్థల పట్ల ప్రజల్లో గౌరవభావాన్ని పెంపొందించాల్సిన బాధ్యత విద్యార్థుల తల్లిదండ్రులపై ఉందన్నారు. పాఠశాలలో ఉపాధ్యాయులు, పాఠశాల అభివృద్ధికి ఇతోధికంగా కృషి చేయాలని సూచించారు. విద్యార్థులకు పాఠ్యాంశాలతో పాటు, సామాజిక భావనలు, నైతిక విలువలు నెలకొల్పాలని





కోరారు.ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థులుతో సభాపతి మాట్లాడారు. తల్లిదండ్రులు ఆకాంక్షలకు అనుగుణంగా విద్యార్థులు చక్కగా చదువుకోవాలని సూచించారు. పాఠశాలకు అవసరమయ్యే అన్ని మౌలిక సదుపాయాలు కల్పించేందుకు,కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ తమ్మినేని శ్రీరామ్ మూర్తి, వైస్ సర్పంచ్ పెడాడ అశోక్,ఎంపీటీసీ కుటికుప్పల సన్యాసిరావు, విద్య కమిటీ చైర్మన్ కనిమట్ట రాఘవాచార్యులు నాయకులు తమ్మినేని వేణు, గురుగుబెల్లి గిరిబాబు, ఏమ్ ఈ ఓ రాజేంద్ర ప్రసాద్, విద్యా కమిటీ సభ్యులు విద్యాబోధన సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## జగనన్న సురక్ష సద్వినియోగం చేసుకోండి: జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి

- **లబ్దిదారులకు ధృవపత్రాలు పంపిణీ**

విజయనగరం, డెంకాడ, పూసపాటిరేగ పవర్ ఆఫ్ జర్నలిజం న్యూస్ జూలై 05: జగనన్న సురక్ష కార్యక్రమాన్ని ప్రతిఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి కోరారు. ఈ కార్యక్రమంలో భాగంగా లబ్దిదారులకు వివిధ రకాల ధృవపత్రాలను కలెక్టర్ పంపిణీ చేశారు. డెంకాడ మండలం చింతలవలస, పూసపాటిరేగ మండలం కందివలస గ్రామాల్లో బుధవారం నిర్వహించిన జగనన్న సురక్ష కార్యక్రమాల్లో కలెక్టర్ పాల్గొన్నారు. జెడ్పి సిఇఓ కె.రాజ్‌కుమార్, డిఎల్‌డిఓ నిర్మలాదేవితో కలిసి సురక్ష కార్యక్రమాలను పరిశీలించారు. గ్రామస్తులతో మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్నారు. కందివలస సచివాలయాన్ని సందర్శించి, ఆధార్ అప్‌డేట్ ప్రక్రియను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, అర్హత ఉన్నవారందరికీ సంక్షేమ పథకాలను అందించడమే కాకుండా, అవసరమైన ప్రభుత్వ సేవలను అందించడానికి జగనన్న సురక్ష కార్యక్రమాన్ని నిర్వహించడం



జరుగుతోందని అన్నారు. దీనిలో భాగంగా 11 రకాల సేవలను ఉచితంగా అందిస్తున్నామని చెప్పారు. ప్రతిఒక్కరికీ ఏదో ఒక ధృవపత్రం అవసరం ఉంటుందని, దానికోసం ప్రభుత్వ కార్యాలయాలకు వెళ్లాల్సిన అవసరం లేకుండా, గ్రామంలోనే అందించడం జరుగుతోందని తెలిపారు. దీనికోసం ఇంటింటి సర్వే నిర్వహించడం జరుగుతోందని అన్నారు. ఎవరికైనా అర్హత ఉండీ ప్రభుత్వ పథకాలు అందకపోతే, తమ పేర్లు నమోదు చేయించుకోవాలని తమ సమస్యలను తెలియజేయాలని సూచించారు. ఈ అవకాశాన్ని




ప్రతీఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ కోరారు. కందివలసలో జరిగిన కార్యక్రమంలో పూసపాటిరేగ తాశిల్దార్ భాస్కరరావు, ఎంపిడిఓ రామారావు, సర్పంచ్ గణేష్, చింతలవలసలో జరిగిన కార్యక్రమంలో ఎంపిపి బంటుపల్లి వెంకట వాసుదేవరావు, వైస్ ఎంపిపి పిన్నింటి తమ్మినాయుడు, తాశిల్దార్ పి.ఆదిలక్ష్మి, ఎంపిడిఓ స్వరూపరాణి, సర్పంచ్ ఎర్రయ్యమ్మ, ఎంపిటిసిలు, స్థానిక నాయకులు, సచివాలయ సిబ్బంది, వలంటీర్లు పాల్గొన్నారు.

## సోషల్ మీడియా ప్రభావాన్ని క్రీడలపై పడనీయొద్దు

- **పిల్లల్లో క్రీడలపై ఆసక్తి పెంచాల్సిన బాధ్యత అందరిపైనా ఉంది**
- **విలేకరుల సమావేశంలో డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్ర స్వామి**
- **11న జాతీయ స్విమ్మింగ్ పూల్ డే నేపథ్యంలో యోగా జలాసనాలు వేసిన స్వామి**

విజయనగరం, పవర్ ఆఫ్ జర్నలిజం న్యూస్ జూలై 05: సోషల్ మీడియా దుష్ప్రభావాలను క్రీడలపై, ముఖ్యంగా పిల్లలపై పడకుండా జాగురూకత వహించాలని డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్ర స్వామి హెచ్చరించారు. పిల్లల్లో క్రీడలపై ఆసక్తి పెంచి తగిన ప్రోత్సాహం అందించాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందని పేర్కొన్నారు. వయసుతో సంబంధం లేకుండా అన్ని వర్గాల వారికి అందుబాటులో ఉన్న స్విమ్మింగ్ క్రీడ అని.. దాని ఆవశ్యకతను అందరూ తెలుసుకోవాలని సూచించారు. ఈ నెల 11న జాతీయ స్విమ్మింగ్ పూల్ డే సందర్భంగా బుధవారం స్థానిక ఆక్వా స్పోర్ట్స్ కాంప్లెక్సులో వీరభద్ర స్వామి విలేకరుల సమావేశం నిర్వహించారు. జల క్రీడలకు ఉన్న ప్రాధాన్యత వివరించారు. పిల్లల్ని ప్రధానంగా స్విమ్మింగ్‌పై ఆసక్తి ఉన్నవారిని తగిన విధంగా ప్రోత్సహించాలని, తల్లిదండ్రులు వారికి అన్ని విధాలా సహకారం అందించాలని హితవు పలికారు. ప్రభుత్వం తరపున, తన వ్యక్తిగతంగా కూడా క్రీడలకు తగిన ప్రోత్సాహం అందిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. విజయనగరం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ఇప్పటికే పలు స్విమ్మింగ్ పూల్స్‌ను అందుబాటులోకి తీసుకొచ్చామని డిప్యూటీ స్పీకర్ గుర్తు చేశారు. మహిళల కోసం ప్రత్యేకంగా స్పోర్ట్స్ కాంప్లెక్సును, స్విమ్మింగ్



పూల్‌ను నిర్మించి అందుబాటులోకి తీసుకొచ్చామన్నారు. పిల్లల కోసం కంటోన్మెంట్ ప్రాంతంలో ఆధునిక వసతులతో కూడిన పూల్‌ను అందుబాటులోకి తీసుకొచ్చామని చెప్పారు. నగరంలో ఉన్న స్విమ్మింగ్ పూల్స్‌ను అందరూ అన్ని విధాలా ఉపయోగించుకోవాలని, వారి మానసిక, శారీరక ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని హితవు పలికారు. సోషల్ మీడియా ప్రభావంతో చాలా మంది పిల్లలు క్రీడలకు దూరం అవుతున్నారని, ఇది మంచి పరిణామం కాదని విచారం వ్యక్తం చేశారు. తల్లిదండ్రులు శ్రద్ధ తీసుకొని క్రీడల వైపు మళ్లించి పిల్లలకు బంగారు భవిష్యత్తు అందించాలని సూచించారు. ఈ నెల 11న స్థానిక కంటోన్మెంట్ ఆక్వా



స్పోర్ట్స్ కాంప్లెక్సులోని స్విమ్మింగ్ పూల్‌లో జల క్రీడల ప్రాధాన్యతను తెలుపుతూ వివిధ యోగా జలాసనాలు వేయనున్నామని.. ఈ కార్యక్రమాన్ని అందరూ విజయవంతం చేయాలని డిప్యూటీ స్పీకర్ విజ్ఞప్తి చేశారు.

నమూనా జలాసనాలు వేసిన స్వామి

ఈ నెల 11న జాతీయ స్విమ్మింగ్ పూల్ డే నేపథ్యంలో స్థానిక కంటోన్మెంట్ ఆక్వా స్పోర్ట్స్ కాంప్లెక్సులో ఉన్న స్విమ్మింగ్ పూల్‌లో డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్ర స్వామి అర గంట సేపు వివిధ నమూనా యోగా జలాసనాలు వేశారు. కాసేపు ఈత కొట్టిన ఆయన నీటిపై తేలియాడుతూ మూడు రకాల ఆసనాలు వేశారు. అక్కడకు విచ్చేసిన ఆయన అభిమానులు, స్థానిక ప్రజలు ఆసక్తిగా తిలకించారు. స్థానిక కార్పొరేటర్లు, వైకాపా ప్రజా ప్రతినిధులు కార్యక్రమంలో భాగస్వామ్యమయ్యారు.

## సంక్షేమ పథకాలను సంతృప్తికర స్థాయిలో అందించడమే జగనన్న సురక్ష

- **వైసీపీ యువనేత తమ్మినేని చిరంజీవి నాగ్**

ఆమదాలవలస,పొందూరు పవర్ ఆఫ్ జర్నలిజం న్యూస్ జూలై 05: అర్హత కలిగిన ఏ ఒక్కరూ కూడా ప్రభుత్వ సంక్షేమ పథకాలకు దూరం కాకూడదని,అర్హులందరికీ సమగ్రంగా,సంపూర్ణంగా సంక్షేమ పథకాలను సంతృప్తికర స్థాయిలో అందించడమే జగనన్న సురక్ష కార్యక్రమ ప్రధాన ఉద్దేశం అని రాష్ట్ర యువజన విభాగ ప్రధాన కార్యదర్శి తమ్మినేని చిరంజీవి నాగ్ స్పష్టం చేశారు.బుధవారం దర్మపురం మరియు దల్లి పేట గ్రామా సచివాలయ%శీ%లో జగనన్న సురక్ష శిబిర%శీ% లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారతదేశంలో ఎక్కడ కూడా అమలు కాని సంక్షేమ పథకాలు మన రాష్ట్రంలో అమలవుతున్నాయని చెప్పారు. పేదల ఇంటి ముందుకే సంక్షేమ పాలన తీసుకొచ్చిన ఘనత సీఎం వైయస్ జగన్మోహన్ రెడ్డి కే దక్కిందన్నారు.ఇంటి వద్దకే పింఛన్,రేషన్ బియ్యం అందిస్తున్నామని,ఏ రాష్ట్రంలో లేని విధంగా రీ సర్వే కార్యక్రమాన్ని చేపడుతున్నామని స్పష్టం చేశారు.ప్రజల ఇంటి వద్దకే వెళ్లి,వారికి ఏం కావాలో



తెలుసుకుని,ఏ ఒక్క పేదవాడు కూడా చిన్నచిన్న సాంకేతిక కారణాలతో ప్రభుత్వ పథకాలకు దూరం కాకూడదని,ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు సంపూర్ణంగా అందించడమే లక్ష్యంగా సచివాలయాల పరిధిలో జగనన్న సురక్ష శిబిరాలు ఏర్పాటు చేసినట్లు చెప్పారు. చాలా కుటుంబాల్లో తల్లిదండ్రులు మాత్రం సొంత గ్రామాల్లో ఉంటున్నారని,పిల్లలు ఉద్యోగాల రీత్యా ఎక్కడెక్కడో ఉంటున్నారని,కానీ వారి పిల్లల ఉద్యోగాల వలన తల్లిదండ్రులకు ఎటువంటి సంక్షేమ పథకాలు అందడం లేదని,అలాంటి కుటుంబాలను కూడా గుర్తించి కార్డులను విభజించి వారికి కూడా సంక్షేమ పథకాలను అందించేలా ఈ సురక్ష కార్యక్రమంలో శ్రీకారం చుట్టినట్లు తెలిపారు .నెల రోజుల పాటు నిర్వహించే ఈ శిబిరాల్లో అర్హులందరికీ సర్టిఫికెట్లు మంజూరు చేసి, సాంకేతిక సమస్యలు పరిష్కరించి వారికి ఆగస్టు నుంచి సంక్షేమ పథకాలను అందించనున్నట్లు చిరంజీవి నాగ్ చెప్పారు.అనంతరం లబ్ధిదారులకు వివిధ రకాల సర్టిఫికెట్లను అందించారు.ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ లోలుగు కాంతారావు, పి ఎ సి ఎస్ అధ్యక్షులు కొంచాడ రమణ మూర్తి, మండల మరియు టౌన్ పార్టీ అధ్యక్షులు పప్పల రమేష్ కుమార్, గాడు నాగరాజు, మార్కెట్ కమిటీ చైర్మన్ బాడన సునీల్, వైస్ ఎంపీపీ వండన వెంకటరావు, స్థానిక సర్పంచ్ మొదలవలస పాపారావు,కంబాల సూర్యారావు, తదితర వైఎస్ఆర్ పార్టీ సర్పంచులు, ఎంపీటీసీలు, నాయకులు, కార్యకర్తలు మండల స్థాయి అధికారులు, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు, స్థానిక ప్రజాప్రతినిధులు, గ్రామస్తులు

## మియాపూర్ గవర్నమెంట్ ఉన్నత పాఠశాలలో ఆర్టీసీ బస్ పాసుల పంపిణీ చేసిన: బండి రమేష్



శేర్లింగంపల్లి మియాపూర్ పవర్ ఆఫ్ జర్నలిజం న్యూస్ జూలై 05: మియాపూర్ ఉన్నత పాఠశాలలో వసుంధర ఆధ్వర్యంలో బండి రమేష్ సేవా సంస్థ ద్వారా స్కూల్ పిల్లలకు బస్సు పాసుల పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బండి రమేష్ మరియు మియాపూర్ ఆర్టీసీ డిపో మేనేజర్ శంకర్రావు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో హెడ్మాస్టర్ వసుంధర మాట్లాడుతూ. పలు సమస్యలను రమేష్ దృష్టికి తీసుకురావడం జరిగింది వాటిలో ముఖ్యంగా త్రాగునీటి సమస్య, టాయిలెట్స్ మరియు అదనపు తరగతి గదులు గురించి వివరించారు. తర్వాత బండి రమేష్ మాట్లాడుతూ. హెడ్మాస్టర్ చెప్పిన సమస్యలకు తాగునీటి సమస్యను మంజీరా వాటర్ పైప్లైన్ వేయించి పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. టాయిలెట్స్ సమస్యకు బండి రమేష్ సేవా సంస్థ ద్వారా పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు ఆదనపు తరగతులు గురించి విద్యా శాఖ దృష్టికి తీసుకెళ్లి నిధులు వచ్చేలా చూస్తామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా సోమ సుందర్ ట్రస్ట్ చేస్తున్న సేవలను తలుచుకుని అభినందించారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు గంగారం సంగారెడ్డి, నర్సింగ్ రావు, తెప్ప బాలరాజు ముదిరాజ్, శేఖర్ గౌడ్, కాకర్ల అరుణ, సిల్వర్ మనీష్, సత్యారెడ్డి, అంజద్ అమ్ము, రవీందర్రావు, రవణ మరియు బిఆర్ యువసేన పాల్గొన్నారు.

## బీజేపీ యువమోర్చ నాయకుల ముకుమ్మడి రాజీనామాలు



శేరిలింగంపల్లి శేరిలింగంపల్లి పవర్ ఆఫ్ జర్నలిజం న్యూస్ జూలై 05: శేరిలింగంపల్లి నియోజక వర్గంలో వెంకటేశ్వర నగర్ (122) డివిజన్ యువమోర్చ అధ్యక్షులు సాయినాథ్ గౌడ్, కార్యదర్శి విశ్వనాథ్, కార్యవర్గ సభ్యులు ప్రశాంత్, కౌశిక్, ప్రమోద్, బూత్ అధ్యక్షులు మణిదీప్ మరియు యువమోర్చ కార్యకర్తలు బీజేపీ ప్రాథమిక సభ్యత్వానికి, వారి బాధ్యతలకు రాజీనామా చేశారు. ఈ రాజీనామా పత్రాన్ని జిల్లా అధ్యక్షులు పన్నాల హరీష్ రెడ్డీ కి అందజేశారు. అనంతరం రఘునాథ్ యాదవ్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరుతామని, రాష్ట్రంలో జరుగుతున్న రాజకీయం మార్పులకు అనుగుణంగా శేరిలింగంపల్లిలో రఘునాథ్ యాదవ్ గెలుపుకోసం కృషి చేస్తామన్నారు.

## విద్యార్థులకు స్కూల్ యూనిఫార్మ్స్ ను పంపిణీ చేసిన కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్






శేరిలింగంపల్లి శేరిలింగంపల్లి పవర్ ఆఫ్ జర్నలిజం న్యూస్ జూలై 05: శేరిలింగంపల్లి డివిజన్ పరిధిలో గల సురభి కాలనీ ఎంపిపిఎస్ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు ముఖ్య అతిధులుగా శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ హాజరై స్కూల్ యూనిఫార్మ్స్ ను పంపిణీ చేసారు. అనంతరం నూతనంగా ఏర్పాటు చేసిన లైబ్రరీ కార్నర్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ మాట్లాడుతూ. గ్రంథాలయాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని, ఒక్క పుస్తకం వంద మంది గొప్ప వ్యక్తులతో సమానమని అన్నారు. గ్రంథాలయం అంటే పవిత్రమైన ప్రవేశమని సరస్వతి మాత నిలయమని అన్నారు, గ్రంథాలయాల్లో అవసరమైన పుస్తకాలు ఇతర మెటీరియల్ ను సమకూర్చాలని ఇవి విద్యార్థులకు, పోటీ పరీక్షల అభ్యర్థులకు ఎంతగానో ఉపయోగపడతాయని కార్పొరేటర్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఎంపిపిఎస్ స్కూల్ హెచ్ఎం, ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు మాట్లాడుతూ. శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్, స్టేట్ సోషల్ వెల్ఫేర్ బోర్డు చైర్పర్సన్ రాగం సుజాత యాదవ్ పెద్ద మనసుతో ఈ ప్రాంత పేద ప్రజల పిల్లలు చదువులకు దూరం కావద్దని తమ సొంత ఖర్చులతో సుమారుగా 50 లక్షల రూపాయలతో పాఠశాలను అందుబాటులోకి తెచ్చినందుకు గర్వపడుతూ, ప్రైవేటు పాఠశాలకు దీటుగా విద్యాబోధనను విద్యార్థులు అభ్యసిస్తున్నారని, ఈ సందర్భంగా కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ ఎల్లప్పుడూ ముందుండి సహాయ సహకారాలు అందిస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం గంగాధర్ రావు, ఇన్చార్జి హెచ్ఎం దేవదాసు, వార్డు మెంబర్ శ్రీకళ, ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు అష్రఫ్, మల్లికాంబ, మహేశ్వరి, గోపినగర్ బస్తీ అధ్యక్షులు గోపాల్ యాదవ్, లింగంపల్లి విలేజ్ డెవలప్మెంట్ కమిటీ ప్రెసిడెంట్ గడ్డం రవి యాదవ్, గచ్చిబౌలి విలేజ్ ప్రెసిడెంట్ సయ్యద్ నయీమ్, చంద్రకళ, భాగ్యలక్ష్మి, సౌజన్య, కమళ, సుధారాణి, రోజారాణి, జయమ్మ, కుమారి, కళ్యాణి తదితరులు పాల్గొన్నారు.

## ఈటెల రాజేందర్ కు శుభాకాంక్షలు తెలియజేసిన మొవ్వ సత్యనారాయణ



శేరిలింగంపల్లి మియాపూర్ పవర్ ఆఫ్ జర్నలిజం న్యూస్ జూలై 05: భారతీయ జనతా పార్టీ తెలంగాణ రాష్ట్ర ఎన్నికల కమిటీ చైర్మన్ గా నూతనంగా నియమింపబడ్డ హుజూరాబాద్ ఎమ్మెల్యే ఈటెల రాజేందర్ ను శేరిలింగంపల్లి కంటెస్టెడ్ ఎమ్మెల్యే మువ్వ సత్యనారాయణ ఆయన స్వగృహంలో మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కొరదల నరేష్ , బీజేపీ ఓబీసీ స్టేట్ స్పోక్స్ పర్సన్ ప్రభాకర్ యాదవ్, ఆర్ ఆర్ అర్బన్ జిల్లా వైస్ ప్రెసిడెంట్ డి ఎస్ ఆర్ కె ప్రసాద్, సత్యనారాయణ, గిరి, ప్రశాంత్, పృథ్వి తదితరులు పాల్గొన్నారు.